## టౌన్ ప్లానింగ్ మరింత మెరుగ్గా పని చేయాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** టౌన్ ప్లానింగ్ అధికారులు మరింత మెరుగ్గా పని చేస్తూ భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. ఈమేరకు శుక్రవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌తో కలిసి టౌన్ ప్లానింగ్ విభాగం కార్యకలాపాలను జోనల్ లు, సర్కిల్‌ల వారిగా కమిషనర్ సమీక్షి ంచారు. భవన అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు, కోర్టు కేసులు, ప్రజా ఫిర్యాదులు, లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. శిథిలాస్థలో ఉన్న ఇళ్లను గుర్తించాలని, ప్రమాదం సంభవించకముందే చర్యలు చేపట్టాలన్నారు. అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వకాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం బాగుందని, పారదర్శకతతో మరింత బాగా పని చేసి, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, అదనపు



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సిసిపి శ్రీనివాస్ తదితరులు

# హైదరాబాద్ వార్త





పూర్తిస్థాయిలో నిండిన గండిపేట జలాశయం దృశ్యం

# శివారుకు వరద పోటు

## నార్సింగి-మంచిరేవుల మధ్య నిలిచిపోయిన రాకపోకలు

**నార్సింగి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రాష్ట్ర రాజధాని నగర శివారుల్లో ఉన్న జంట జలాశయాలు పూర్తి సామర్థ్యంతో నిండిపోయాయి. దీంతో జల మండలి అధికారులు అప్రమత్తమై నీటిని దిగువకు వదలి పెట్టారు. గురు, శుక్రవారాలలో కురిసిన వర్షాలకు చేవెళ్ల, మొయినాబాద్, శంషాబాద్ మండలాల్లోని వాగులు,వంకలు పొంగి పొర్లుతూ వరద నీటిని హిమాయత్ సాగర్ జలాశయంలోకి భారీ ఎత్తున మోసుకు వచ్చాయి. దీంతో ఈ జలాశయంలో నీటి మట్టం గంట గంటకు పెరుగుతూ వచ్చింది. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న అధికారగణం శుక్రవారం హిమాయత్ సాగర్ జలాశయం వద్ద 4.గేట్లను 4.ఫీట్ల మేర ఎత్తి ఈసీ నదిలోకి వరద నీటిని వదలిపెట్టారు. ఈ జలాశయంలోకి 4.వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 5,354.క్యూసెక్కుల నీటిని వదలిపెడుతున్నారు. దీంతో తెలంగాణ పోలీసు అకాడమి నుంచి రాజేంద్రనగర్ వైపుకు వెళ్లే ఔటర్ సర్వీస్ రోడ్డు బ్రిడ్జి పైనుంచి వరద నీరు వెళ్తుంది. దీంతో ఇటుగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

అలాగే గండిపేట జలాశయం ఎగువ ప్రాంతాలైన వికారాబాద్, మోమిన్‌పేట్, శంకర్‌పల్లి మండలాల పరిధుల్లో భారీగా వర్షం కురువడంతో ఆ వరద నీరంతా వాగుల్లో పడి గండిపేటలోకి చేరింది. ఈ జలాశయం వద్ద కూడా వరద కొనసాగుతుండడం వలన అధికారులు నీటిని మూసీ నదిలోకి వదిలిపెట్టారు. ఈ జలాశయం సామర్థ్యం 1790.అడుగులు కాగా, ఇప్పుడు 1789.50.అడుగుల నీరుంది. ఈ చెరువు 6.గేట్లను 4.ఫీట్లమేర ఎత్తి దిగువకు మూసీ నదిలో వరద నీటిని వదిలి పెట్టారు. వాగుల ద్వారా గండిపేట్ జలాశయంలోకి 2.వేల క్యూసెక్కుల నీరు రావడంతో, 2652.క్యూసెక్కుల నీటిని దిగువకు వదలి పెట్టారు. దీంతో నార్సింగి ఔటర్ సర్వీసు రోడ్డు పైనుంచి వరద నీరు పారుతుంది. నార్సింగి-మంచిరేవుల బ్రిడ్జి పైనుంచి నాలుగు అడుగల మేర నీరు వెళ్లడంతో ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ఇక్కడ పికెట్‌ను ఏర్పాటు చేసి ఎవరూ వెళ్లకుండా బందోబస్తు చేస్తున్నారు. ఇక లంగర్‌హౌస్ బాపూఘాట్ సంఘం వద్ద మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. పెద్ద ఎత్తున పారుతున్న వరద నీటిని చూసేందుకు ఈ బ్రిడ్జిపై ప్రజలు గుమిగూడి ఫోటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. దీంతో ఈ బ్రిడ్జిపై ట్రాఫిక్ జాం అయ్యింది.

**ప్రజలను అప్రమత్తం చేశాం : తహసీల్దార్**

గండిపేట మండల పరిధిలో ఉన్న జంట జలాశయాలు పూర్తి స్థాయిలో నిండడంతో జల మండలి అధికారులు గండిపేట వద్ద 6.గేట్లు, హిమాయత్ సాగర్ వద్ద 4.గేట్లు ఎత్తి మూసీ నదిలోకి వరద నీటిని వదలిపెట్టారు. ఒకేసారి నీరు పెద్ద ఎత్తున మూసీలోకి రావడంతో బ్రిడ్జిల పైనుంచి వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో ప్రజలు ఎవరూ మూసీ పరివాహక ప్రాంతాలలోకి వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశాము. జల మండలి, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ ఇలా అన్ని శాఖల అధికారులం అప్రమత్తం అయ్యామని గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఎప్పటికప్పుడు వరద ఉధృతిని అంచనా వేస్తూ ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.



నార్సింగి-మంచిరేవుల బ్రిడ్జి పైనుంచి పారుతున్న మూసీ నది

# ఒక్క రోజే 63.77 కోట్లు!

## ఫ్యాన్సీ నంబర్ల జోరుతో రవాణా శాఖకు కాసుల వర్షం

**హైదరాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా భారీ ఆదాయం వస్తోంది. ముఖ్యంగా ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో జరిగిన వేలంలో రవాణాశాఖకు లక్షల్లో ఆదాయం సమకూరింది. ఫ్యాన్సీ నంబర్ల కోసం వాహన యజమానులు ఖర్చు చేయడానికి వెనుకాడటం లేదని, దీనివల్ల రవాణాశాఖకు కాసులు కురుస్తున్నాయి. శుక్రవారం ఖైరతాబాద్ రవాణా కార్యాలయంలో జరిగిన ఫ్యాన్సీ నంబర్ల వేలంలో ఒక్క రోజే రూ.63,77,361 ఆదాయం సమకూరింది. టిజీ09 జి9999 నంబర్‌కు అత్యధికంగా రూ.25,50, 200లు ఆదాయం వచ్చింది. ఈ నంబర్‌కి హెటిరో డ్రగ్స్ లిమిటెడ్ దక్కించుకుంది. టిజీ09హెచ్0009 నంబర్‌కు రూ.6,50,009లకు ఎఆర్ఎల్ టైర్స్ లిమిటెడ్ కైవసం చేసుకుంది. టిజీ09హెచ్0001 నంబర్ రూ.6,25,999లకు డాక్టర్ రాజేశ్వరీస్ స్కిన్ అండ్ హెయిర్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది. టిజి09 హెచ్0006 నంబర్‌ను రూ.5,11,666లకు ఎఎంఆర్ ఇండియా లిమిటెడ్ దక్కించుకుంది. టిజీ 09హెచ్0005 నంబర్‌ను రూ.2,22,000లకు వెంకటేశ్వర్‌రావు స్పంగావరపు కైవసం చేసుకున్నారు. టిజి09హెచ్0007 నంబర్‌ను రూ.1,51,999లకు పొచ విజయ దక్కించుకుంది. టిజి 09హెచ్0099 నంబర్‌ను రూ.1,30,999లకు తాహెర్ సిని టెక్నిక్, టిజి09జి9990 నంబర్‌ను రూ.1,22,000లకు ఎంఐఆర్ జహీర్, టిజి09 హెచ్0027 నంబ ర్‌ను రూ.1,04,999లకు ఉజ్వల మనోహర్ మాదాస్, టిజి09హెచ్0234 నంబర్‌ను రూ.1,01,234లకు ఉప్పల రాజశేఖర్ రాజులు దక్కించుకున్నారు.





సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.వాణి

## 'గాంధీని మోడల్‌గా చేస్తా

### ఆసుపత్రి సూపరింటెండెంట్ వాణి

**సికింద్రాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** గాంధీఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఎన్. వాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 1981 బ్యాచ్‌కు చెందిన వాణి వరంగల్ కేఎంసీలో ఎంబీబీఎస్ చదివి 1990లో ఉస్మానియా మెడికల్ కాలేజీలో పీజీ చేసి, 1993 లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, 2006లో ప్రొపెసర్ కేఎంసీలో చేశారు. 2020, 2022లో సంగారెడ్డి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా చేశారు. అనంతరం 2024లో ఏడాది పాటు డీఎంఈగా విధులు నిర్వహించిన అనంతరం అడిషనల్ డీఎంగా విధులు నిర్వహిస్తూ తాజాగా గాంధీ ఆసుపత్రి సూపరింటెం డెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం, సదుపాయాలు కల్పిస్తూనే, ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.



పోలీసులు సీజ్ చేసిన రేషన్ బియ్యం లోడుతో వెళ్తున్న డిసిఎం

## 11 టన్నుల రేషన్ బియ్యం సీజ్

**గచ్చిబౌలి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని ఇతర ర ష్ట్రాలకు తరలిస్తున్న ఓ వాహనాన్ని రాయదుర్గంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాల్లో విక్రయించడం కోసం రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని గుర్తించిన పోలీసులు 11 టన్నుల బియ్యాన్ని సీజ్ చేశారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇన్స్‌పెక్టర్ వెంకన్న కథనం ప్రకారం.. శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో రాయదుర్గం పోలీసులు మాదాపూర్ ఐకియా సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో అనుమానస్పదంగా కనిపించిన డిసిఎం (టిఎస్12 యుసి0179) పోలీసులను చూసి తప్పించుకునేందుకు డ్రైవర్ ముందుకు పరుగులు పెట్టించాడు. దీంతో డిసిఎంను వెంబడించిన పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని వాహనం లోపల తనిఖీ చేశారు. డిసిఎం వాహనంలో 11 టన్నుల రేషన్ బియ్యం గుర్తించారు. డీసీఎం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా తనపేరు మహ్మద్ యూసుఫ్ అని వెల్లడించాడు. మహ్మద్ అనే వ్యక్తి నగరంలోని రేషన్ లబ్దిదారుల వద్ద రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, డిసిఎం వ్యాన్ యజమాని అశోక్‌తో కలిసి రాష్ట్రం దాటించేందుకు పథకం వేశాడని తెలిపాడు. లబ్దిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన బియ్యాన్ని ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ ధరకు విక్రయించేందుకు రవాణా చేస్తున్నట్లు వెల్లడించాడు.

## రేణు అగర్వాల్ హత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

### హఫీజ్‌పేట రైల్వేస్టేషన్‌లో నిందితులు వాడిన స్కూటీ స్వాధీనం

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి స్వాన్ లేక్ గ్రేటెడ్ కమ్యూనిటీలో పనివాళ్ల చేతిలో దారుణ హత్యకు గురైన రేణు అగర్వాల్ హత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుల అచూకీ కనుగొనేందుకు ఐదు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. పథకం ప్రకారమే హర్ష, రోషన్‌లు రేణు అగర్వాల్‌ను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. కాగా కలకత్తా నుండి ఓ ఏజెంట్ ద్వారా కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గ్రేటెడ్ కమ్యూనిటీలో పనిలో చేరిన హర్ష, రోషన్‌లు పెద్ద మొత్తంలో నగలు, డబ్బులు కాజేయాలని దురాశతో పథకం వేసినప్పటికీ అది ఫలించలేదు. దీంతో చేసేదేమి లేక తమని గుర్తిస్తారని గ్రహించి రేణు అగర్వాల్‌ను దారుణంగా గొంతుకోసి హత్య చేశారు. అయితే హత్య అనంతరం స్వాన్ లేక్ గ్రేటెడ్ కమ్యూనిటీ నుండి రాకేష్ అగర్వాల్‌కు చెందిన స్కూటీ నంబర్ (టీఎస్ 08 జెఏ 2218)పై పరారైన నిందితులు స్కూటీని హఫీజ్‌పేట్ రైల్వే(ఎంఎంటీఎస్) స్టేషన్ వద్ద వదిలి రైలులో జార్ఖండ్‌కు పారిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు నిందితులు వదిలిన స్కూటీని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఈ కేసు విషయమై బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ స్పందిస్తూ.. రేణు అగర్వాల్ హత్య కేసుకు సంబంధించి కీలక ఆధారాలు లభించాయని అన్నారు. నిందితులను పట్టుకునేందుకు ఐదు బృందాలతో పాటు సీసీఎస్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ వరకు నిందితుల ఫుటేజ్ లభించిందని, నిందితులు ఎక్కడెక్కడికి వెళ్లే అవకాశం ఉందో ఆయా ప్రాంతాలకు బృందాలను పంపామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు చెందిన పనిమనుషులను పనిలో పెట్టుకునేటప్పుడు వారి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే పనిలో పెట్టుకోవాలని.. వారి సమాచారం పోలీసులకు అందిస్తే వారి నేర చరిత్ర పరిశీలిస్తామని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు శరవేగంగా కొనసాగుతుందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని డీసీపీ సురేష్‌కుమార్ తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

### నిందితుడి నుండి 3కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** గంజాయి విక్రయిస్తున్న ఓవ్యక్తిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 10వ తేది మధ్యాహ్నం ఒక వ్యక్తి గాంధీ విగ్రహం జీడిమెట్ల వద్ద డెకతలాన్ స్టోర్ ఓపెన్ ప్లేస్ దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న అంకూరి రవితేజ (21)ని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. అతని వద్ద నుండి మూడు కిలోల గంజాయిని స్వాధీన పరచుకోవడం జరిగిందని తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అతనికి గంజాయిని సప్లై చేసిన మున్నా అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ, డైరెక్టర్లు నర్సింహులు, శివాజీ, చక్రపాణి తదితరులు

## ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలి

### వారానికి రెండుసార్లు బస్తీలు, కాలనీల్లో పర్యటించాలి
### విద్యుత్ నెట్‌వర్క్ తనిఖీ చేసి..వినియోగదారులతో మాట్లాడాలి
### టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** అసిస్టెంట్ ఇంజినీర్లు జీరో ఫిర్యాదులే లక్ష ్యంగా పని చేయాలని, కనీసం వారానికి రెండు సార్లు తమ పరిధిలోని బస్తీల్లో, కాలనీల్లో విద్యుత్ నెట్వర్క్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేయడం, వినియోగదారులను కలవడం వంటివి చేయాలని దక్షి ణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ విద్యుత్ఏఈలను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం మింట్ కాపౌండ్ లోని ప్రధాన కార్యాలయం లో రంగారెడ్డి, మేడ్చల్ జోన్‌లలో వివిధ విభాగాలకు చెందిన దాదాపు 180 మంది అసిస్టెంట్ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. సెక్షన్ ల వారీగా ఎక్కువ ఫిర్యాదులు నమోదవుతున్న అసిస్టెంట్ ఇంజినీర్లతో నేరుగా సీఎండీ మాట్లాడుతూ,ఫిర్యాదులు గల కారణాలను విశ్లేషించి మరోసారి అలాంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులతో నేరుగా కలుస్తూ స్నేహభావంతో మెలగాలని, వారికీ ఎలాంటి సమస్య ఎదురైనా, అది ఏ సమయమైనా మీ దృష్టి కి తీసుకువచ్చే వాతావరణాన్ని క్షేత్ర స్థాయిలో కల్పించాలని తెలిపారు. ఇరుకైన గల్లీలు, మురికివాడల్లో ప్రమాదకరంగా వున్న ఓవర్ హెడ్ లైన్ల స్థానంలో ఎయిర్ బంచెడ్ కేబుల్ ఏర్పాటు చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, దీనికి సంబంధించి పరిపాలనపర అనుమతులను సంస్థ సులభతరం చేసిందని సీఎండీ తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్ లు డా. నరసింహులు, శివాజీ, చక్రపాణి, ఇతర అధికారులు వేణు గోపాల్, సురేష్ పాల్గొన్నారు.

## ఈసీకి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ హోమం

**బేగంపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** సనత్‌నగర్ నియోజకవర్గం పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమకు ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా పంపిన నోటీసులను నిరసిస్తూ బేగంపేట లో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం ఆధ్వర్యంలో హోమం నిర్వహించి ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియాకు మంచి బుద్దిని ప్రసాదించాలంటూ పూజలు చేసారు. గురువారం బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ సమీపంలోని పోచమ్మ దేవాలయం లో హోమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా విశాల్ సుధాం మాట్లాడుతూ బీహార్‌లో జరుగుతున్న ఓట్ చోరీ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెరపైకి తీసుకు వచ్చారనే అక్కసుతో ఎలక్షన్ కమీషన్ కొత్త డ్రామాకు తెర లేపిందన్నారు.అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఈసీ తప్పుడు నోటీసులు పంపుతుందన్నారు.రాహుల్ గాంధీ ప్రతిష్టను దిగజార్చేలా కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకురాలైన

మిగతా 3లో



నీలిమకు నోటీసులిచ్చిన ఈసి వైఖరికి నిరసనగా హోమం చేసిన కాంగ్రెస్ నేతలు

## సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదు

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నర్సింహ

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర ముమ్మాటికి కమ్యూనిస్టులదే అని భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ ఉద్ఘాటించారు. సిపిఐ నాయకత్వం వహించిన తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడి నైతిక హక్కు బిజెపికి లేదని మండిపడ్డారు. హైదరాబాద్, సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల అరాచకాలు ఆగడాలు సహించలేని సాధారణ ప్రజల సైతం బందూకులు చేతబట్టి సాయుధ పోరాటం చేసి భూస్వామ్య వ్యవస్థ మెడలు వంచారని గుర్తు చేసారు. మహత్తరమైన సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 4,000 మంది తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు.

వెట్టి చాకిరి వ్యవస్థ రద్దుకై పౌర ప్రజాస్వామిక హక్కుల సాధనకై సాగిన ఈ మహోజ్వలమైన ఉద్యమ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని అన్నారు. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగిందని, కౌలు రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులుగా గుర్తించబడ్డారని తెలిపారు. ఇంతటి సాహసం, అమరత్వంతో కూడిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఉద్యమంలో పాల్గొనని బిజెపి ఇవ్వాలా ఇది హిందూ ముస్లిం మధ్యల జరిగిన సంఘర్షణగా చిత్రీకరించి భవిష్యత్తు తరాలకు తప్పుడు చరిత్రను అందిస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆగ్రహం వ్యక్తం చేసారు. భూస్వాముల ప్రయోజనాలు కాపాడటం కోసం ప్రజలపై అణచివేత కొనసాగించటం కోసం మాత్రమే రజాకార్ల సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్న ఈ చరిత్రపై తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తూ సినిమాల ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాద శక్తులపై తమ భావాజాల పోరాటం ఉధృతం చేస్తామని ఈ.టి. నరసింహ చెప్పారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్, సీనియర్ నాయకులూ పి.ప్రేమ్ పావని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి. స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, కార్యవర్గసభ్యులు ఎండి. సలీమ్, కంపల్లి శ్రీనివాస్, సమితి సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈ.టి.నర్సింహ్మా, బోస్, ప్రేమ్ పావని తదితరులు



చేనేత పరిశ్రమను తిలకిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యపన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి శైలజరామయ్యర్

## చేనేత రంగాన్ని పరిరక్షించడమే లక్ష్యం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగంపై ఆధారపడిన చేనేత కళాకారులు తయారుచేసిన నాణ్యమైన మార్కెటింగ్ కల్పించటం, వినియోగ దారులకు నాణ్యమైన సరసమైన ధరలకు అందించటమే ప్రధాన లక్ష ్యంగా తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యపన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి, టెస్కో ఎండి శైలజరామయ్యర్ అన్నారు. శుక్రవారం రామ్‌నగర్‌లో రాజ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను శైలజ రామయ్యర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి, ఇక్కత్, గద్వాల, నారాయణపేట, గొల్లభామ పట్టు చీరలు, సీకో చీరలు, కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ రెడీమేడ్స్,

మిగతా 3లో

# చిటికెలో సమాచారం

## జిహెచ్ఎంసిలో ఎసెట్ మెనేజ్‌మెంట్ సిస్టం - పారదర్శకత..జవాబుదారీతనం పెంచేలా వ్యవస్థ - భద్రంగా సంస్థ వస్తువులు...ట్రాకింగ్ సులభం

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఇకనుంచి అధికారులు, ఉద్యోగులకు ఇచ్చే ఎలక్ట్రానిక్ వస్తువుల సమగ్ర జాబితాను జీహెచ్ఎంసీ డిజిటలైజ్ చేయనుంది. ఇందుకోసం టీజీ ఆన్లైన్ సహకారంతోఎస్సెట్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను కొత్తగా రూపకల్పన చేసి జీహెచ్ఎంసీ ఆవిష్కరించింది. ఈ విధానంలో వస్తువుల పర్యవేక్షణ, నిర్వహణ మెరుగుపడనుంది. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం మాన్యువల్ వివరాలు నమోదు చేసి, కంప్యూటరీకరణ చేస్తుండగా ఇక నుంచి వస్తువులకు సంబంధించి ఇండెంట్ నుంచి ఆమోదం, జారీ వరకు అంతా వెబ్సైట్ లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంది. సాధారణంగా సంస్థలోని అన్ని సెక్షన్లకు అవసరాన్ని బట్టి కంప్యూటర్ ప్రాసెసింగ్ యూనిట్ (సీపీయూ), మానిటర్, కేబుళ్లు, మోస్లు, ప్రింటర్లు, జిరాక్స్ యంత్రాలు వంటివి ఐటీ విభాగం సమకూరుస్తోంది. హోదాను బట్టి కొందరు అధికారులకు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు ఇస్తారు. పలువురు అధికారులు, కొన్ని విభాగాలు ఆయా వస్తువులు తరచూ తీసుకుంటున్నట్టు గుర్తించారు. అంతకుముందు ఎప్పుడు వస్తువులు ఇచ్చామన్న వివరాలు ఇచ్చామన్న పూర్తిస్థాయి సమాచారం ఐటీ విభాగం వద్ద లేకపోవడం వల్లే కొంతమేర దుర్వినియోగం జరుగుతుందన్న అంచనాకు వచ్చారు. ఈ పద్ధతికి చెక్ పెట్టేలా డిజిటలైజేషన్ నిర్ణయం తీసుకున్నట్టు జీహెచ్ఎంసీ తెలిపింది. ఫలితంగా ఎస్సెట్ (వస్తువుల) మేనేజ్మెంట్ లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది. ఉద్యోగులకు కేటాయించిన వస్తువు ఎవరి వద్ద ఉందో సులభంగా ట్రాకింగ్ చేయవచ్చు. వస్తువుల బదిలీ, తిరిగి తీసుకోవడం సులభతరం కానుంది. అదే విధంగా ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి వీలు కలుగుతుంది. సాంకేతిక దన్నుగా తెచ్చిన ఈ కొత్త వ్యవస్థ పట్ల జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాన్యువల్ విధానంలో ఉద్యోగులకు ఇచ్చిన వస్తువుల వివరాలను తెలుసుకోవాలంటే అనేక రిజిస్టర్లను తిరిగేయాల్సి వచ్చేది.



## బాసూ.. జర చూసుకో!



బంజారాహిల్స్ రోడ్ నంబరు 10లోని స్టార్ ఆసుపత్రి నుంచి బ్యాంక్ ఆఫ్ బరోడాకు వెళ్లే ప్రధాన రహదారిపై మ్యాన్ హోల్ మూత అర్ధభాగం తెరిచి ఉంది. వర్షం కురిసినప్పుడు వరదనీటితో మూత భాగం నిండిపోతోంది. వాహనచోదకులు గమనించలేక మ్యాన్ హోల్‌లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– ప్రభాతవార్త, జూబ్లీహిల్స్

## లక్షలు ఆదాయం ఇస్తున్నా.. లక్షణంగా ఉంచరేం?

- ఘాన్సీబజార్ డివిజన్‌లో పడకేసిన పారిశుద్ధ్యం
- ఎక్కడ చెత్త అక్కడ దర్శనం
- అడ్రస్‌లేని పారిశుద్ధ్య సిబ్బంది
- దుర్గంధంతో ప్రబలుతున్న అంటువ్యాధులు
- బంగారు,వెండి,వస్త్ర దుకాణాలకు వచ్చే వినియోగదారులతో నిత్యం రద్దీ
- ప్రభుత్వాని వివిధ రూపాల్లో భారీగా ట్యాక్స్‌లు చెల్లింపు
- కనీస సౌకర్యాల కల్పనలో బల్దియా విఫలం



**చార్మినార్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** లక్షలాది రూపాయలు ట్యాక్సులు వసూలు చేస్తూ కూడా కనీస సమస్యలు పరిష్కరించటం లేదని పాతబస్తీలోని ఘాన్సీబజార్ డివిజన్ వాసులు మండిప డుతున్నారు. ఘాన్సీబజార్ బంగారు ఆభరణాలు, వస్త్రాల దుకా ణాలకు ప్రసిద్ధి. నగరంలో పలు ప్రాంతాల నుంచి వినియోగదారులు కొనుగోళ్ల నిమిత్తం ఇక్కడి వస్తారు. దీంతో నిత్యం ఇక్కడి వీధులన్నీ రద్దీగా ఉంటాయి. మరో వైపు కోట్లాది రూపాయల మొత్తాన్ని విద్యుత్, జిహెచ్ఎంసి, ఇన్‌కమ్‌టాక్స్, జిఎస్‌టి వంటి పన్నుల రూపంలో స్థానిక వ్యాపారులు ప్రభుత్వాలకు చెల్లిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలో అత్యంత అధికంగా ఆదాయం సమకూరే డివిజన్‌లలో ఒకటిగా ఉన్న ఘాన్సీబజార్ డివిజన్‌పై అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. ప్రధానంగా పారిశుద్ధ్య సిబ్బంది అడ్రస్ కనిపించటం లేదు. డివిజన్‌లో చెత్త కుప్పలు పేరుకు పోతున్నాయి. స్థానిక బడేకజాడ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్త కుప్పలు మురిగి పోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారు. అదే ప్రాంతంలో కేబుల్ వైర్లు రహదారిలోపడి ఉన్నా వాటిని తొలగించే నాధుడు కనిపించటంలేదు. చీకటిలో వాహనాలకు కేబుల్ వైర్లు చుట్టుకుని ప్రమాదాల బారిన పడుతున్నారు. హైకోర్టుకు వెళ్లే వైదిక వచనాలయ్ రహదారిలో గత వారం రోజుల నుంచి పారిశుద్ధ్యం పనులు జరగటం లేదు. నిత్యం వేలాదిమంది ప్రజలు ఈ మార్గంలో హైకోర్టు, సిటీ కళాశాలతో పాటు నగరంలోని పలు ప్రాంతాలకు రాకపోకలు చేస్తుంటారు. దగ్గరలోనే ఘాన్సీబజార్ డివిజన్ డిజిహెచ్ఎంసి వార్డు కార్యాలయం ఉన్నా బల్దియా సిబ్బంది పట్టించుకోవటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య పను లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు

## పదిరోజులుగా నీళ్లు లేవ్..



బోరు రిపేరు చేయించటంలేదని ఖాళీ బిందెలుతో నిరసన తెలుపుతున్న మహిళలు

**అల్వాల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** పాత బస్తీలో నల్లాలు ఉన్నా తాగు నీటికి మాత్రమే సరిపోతున్నాయి. ఇతర అవసరాల కోసం పై ఫొటోలో కనిపిస్తున్న మోటార్ బోర్‌పై ఆధార పడాల్సిందే. దాదాపు 50 ఇళ్ల ప్రజలకు సమృద్ధిగా నీరు అందిస్తున్న బోరు కాలిపోయి పది రోజులు దాటింది. మరమ్మతులకు పూనుకునే నాథుడే కనిపించటం లేదు. స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ దృష్టికి తీసుకుని వెళ్ళినా ఫలితం లేకుండా పోయిం దని స్థానికులు వాపోతున్నారు. దీంతో బస్తీకి చెందిన మహిళలు శుక్రవారం ఖాళీ బిందె లుతో నిరసన వ్యక్తం చేశారు. తక్షణం బోరును బాగు చేయించాలని డిమాండ్ చేశారు.

## గుళ్లో ఆభరణాలు చోరీ

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తులసీనగర్‌లో పోచమ్మ దేవాలయంలో ఆంజనేయస్వామి ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. రాత్రి పూజల అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న పండితులు గట్టు రంగాచార్యులు దేవాలయానికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. తిరిగి ఉదయం 6 గంటల 30 నిమిషాలకు ఆలయాన్ని తెరిచి చూడటంతో ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామి కిరీటం దాదాపు దాదాపు 250 గ్రాములు వెండి కిరీటం, శటగోపురాలు 200 గ్రాములును దొంగలు ఎత్తుకెళ్లారు. దీనిపై ఆలయ పూజారితోపాటు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అకింత్‌సింగ్‌లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

**అల్వాల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** వెంటాపురం మహాబోధి పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా వివిధ ఆరోగ్య పరీక్షలు చేశారు. కంటి, దంతాలకు సంబంధించి సమస్యలు పట్ల అవగాహన కల్పించడంతో పాటుగా కంటి అద్దాలు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీకి నిబద్ధతో పనిచేయండి

**అల్వాల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ఇటీవల బిజెపిలో చేరిన లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ ఎంపి ఈటెలతో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. పార్టీ అభివృద్ధికి క్రియాశీల కార్యకర్తగా పని చేస్తానని తెలిపారు. బిజెపిలో ఉన్న విలువలకు అనుగుణంగా ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీ కోసం నిబద్ధతతో పని చేయాలని ఈటెల సూచించారు.



రహదారి అభివృద్ధికి శంకుస్థాపన చేస్తున్న పిఏసి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి

## మరిన్ని నిధులు తెస్తా

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** శేరిలింగంపల్లి నియోజక అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చిస్తామని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివి జన్‌లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సర్వీస్ రోడ్డుకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ రహదారి పనులను నాణ్యతతో వీలైనంత త్వరగా ప్రజల వినియోగానికి అందు బాటులోకి తీసుకురావాలని అధికారులను కోరా రు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అరికె పూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల వేతనాలిస్తాం

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి కాలనీ వివేకానగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పెండింగ్ జీతాల సమస్యపై శ్రీరంగం ఫౌండేషన్ సానుకూలంగా స్పందించింది. ఆగస్టు నెల జీతం రూ. 12 వేల చొప్పున ముగ్గురు ఉపాధ్యాయులకు చెక్కుల రూపంలో మాదాపూర్‌లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఇక నుంచి ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు.



అంగన్‌వాడి కేంద్రంలో స్కైఫౌండేషన్ ఆవిర్భావ వేడుకల దృశ్యం

## నోట్ పుస్తకాలు పంపిణీ

**ముషీరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** స్కై ఫౌండేషన్ ఆవిర్భావ వేడుకలు అంగన్వాడి చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని అంగన్వాడి కేంద్రంలో స్కైఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వై.సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావనీలు చిన్నారులతో కేక్‌కట్ చేయించి, వారికి తినుబం డారాలు, నోట్ పుస్తకాలు, బహుమతులు అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కైఫౌండేషన్ స్థాపించి పదమూడు వసంతాలు గడిచాయని, ఈ పదమూడు సంవత్సరాలలో ఎంతో మంది అనాధలకు, అభాగ్యులకు ఎన్నో సేవలు అందచేశామని తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

## 'మురుగునీరు డైవర్షన్' వేగవంతం

**జీడిమెట్ల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్‌లో రూ.2.40 కోట్ల వ్యయంతో చేపడుతున్న నాలా డైవర్షన్ పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాక్స్ సాగర్‌లో మురుగు నీరు కలవకుండా ఎగువ ప్రాంతం నుంచి వస్తు న్న కాలనీలోని మురుగును డైవర్షన్ చేసేందుకు చేపడుతున్న పనులు దాదాపు డెబ్బై శాతం పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసినట్లయితే చెరువు పరిరక్షణతో పాటు మత్స్యసంపదను పెంపొందించవచ్చాను. ఇరిగేషన్ ఏఈ రామా రావు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎంలో చోరీ యత్నం

**సైదాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** సరస్వతినగర్‌లో యాక్సిక్ బ్యాంక్ ఏటిఎంలో గురువారం అర్ధరాత్రి ఓ గుర్తు తెలియని వ్యక్తి చోరీకి ప్రయత్నించాడు. ప్రయత్నం విఫలం కావడంతో పరారయ్యాడని పోలీసులు తెలిపారు. బ్యాంక్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు

## అమర వీరుల త్యాగాలను వాడవాడలా చాటండి

**అత్తాపూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను అన్ని మండలాలలో నిర్వహించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ శాఖ అధ్యక్షురాలు కె.మునీశ్వరి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తోపాటు రాజేంద్రనగర్ కార్యదర్శి కన్యగారి లక్ష్మి, బండారి శాంతమ్మ, కె.జ్యోతి, పి.బుజ్జి, ఆర్.వెంకటమ్మ, జి.విజయ తదితరులు పాల్గొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈనెల 17 వరకు వాడవాడలా ప్రచారం చేసి సంఘాలను బలో పేతం చేసుకోవాలని కోరారు.

## ఆకట్టుకున్న 'సంతకం'

**రవీంద్రభారతి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో అభినయ ఆర్ట్స్, గుంటూరు వారి సమర్పణలో శుక్రవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిర్వహించిన ఇది అతని సంతకం నాటకం ఆకట్టుకుంది. ఆయా పాత్రల్లో నటులు ఎన్.రవీంద్రరెడ్డి, విసిహెచ్‌కె.ప్రసాద్, ఎన్.సూర్య, టి.శ్రీలేఖ, కుసుమసాయిలచే అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, కె.వి.రమణాచారి హాజరై కళాకారులను అభినందించారు.



టిఎల్ఎం మేళాలో పాల్గొన్న మండల విద్యాధికారి తదితరులు

## అర్థమయ్యేలా భోదన

**అత్తాపూర్ సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధన చేసినప్పుడు వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఎంఈఓ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి, యుపిఎస్ పాఠశాలల టిఎల్ఎం మేళాలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు టిఎల్ఎం ద్వారా సులభంగా అర్థమయ్యే రీతిలో ఏ విధంగా బోధన చేయాల్లో ఉపాధ్యాయులు వివరించారు. కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం సుగుణ, జిహెచ్‌ఎంలు శ్రీలత, శ్రీను నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, యూన్స్, రాజేంద్రనగర్ మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఎంఆర్ఓ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయండి

**సికింద్రాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** బౌద్ధ నగర్ డివిజన్‌లో వీహెచ్‌పీఎస్, సీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఎస్‌పీ జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర బాబు పాల్గొని మాట్లాడారు. వికలాంగుల, వృద్ధుల, వితంతువుల పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్ల మంజూరు కోసం ఈనెల 15న ఎంఆర్ఓ ఆఫీస్‌ల ముట్టడి కార్యక్రమాలను జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డిసెంబర్ 9న ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్, జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ, నాగమణి, భూపతి సుజాత, సూరారం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బోరు ఏర్పాటుతో తాగునీటి సమస్య పరిష్కారం

**బేగంపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని నల్లగుట్ట సుభాష్ మైదాన్ పరిసరాల్లో ప్రజల కోసం శుక్రవారం నూతనంగా తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఉపాధ్యక్షులు నరసింగం సతీష్, ప్రధాన కార్యదర్శి మాతంగి గణేష్, కిరణ్, వెంకట్ బస్తీ వాసులు పాల్గొన్నారు. తమ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే తలసానికి, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్‌లకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేసారు.



అక్రమ నిర్మాణాలను కూలుస్తున్న దృశ్యం

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**నిజాంపేట్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** బాచుపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 186లో శుక్రవారం తహశీల్దార్ ఆధ్వర్యంలో అక్రమ ఆక్రమణలను కూల్చివేశారు. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటివారైన సరే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## 15న కబడ్డీ జట్ల ఎంపిక

**నిజాంపేట్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ఈ నెల 15వ తేదీన కాసాని కబడ్డీ అకాడమీ, బాచుపల్లిలో సబ్‌జూనియర్ జిల్లా బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, సెక్రటరీ చంద్రహాస్ తెలిపారు. ఎంపిక అయిన జట్లు ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ గ్రామం/మండలంలో జరగబోవు 35వ అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు సెక్రటరీ చంద్రహాస్ 9908205333, అకాడమీ మేనేజర్ సయ్యద్ షకీల్ 7396749998, అకాడమీ కోచ్ అంజి 9912543283 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని తెలిపారు.

## పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** బస్తీలలో నివసించే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ తెలపారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహమత్‌నగర్ చౌరస్తా, కార్మికనగర్ చౌరస్తా, శ్రీరామ్‌నగర్ చౌరస్తా, ఎస్పీఆర్ హిల్స్ చౌరస్తాల్లో ఏకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాలను నిర్వహించారు. రోగులకు మందులను, కళ్లద్దాలను అందివ్వడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌గౌడ్, గ్యారా నాగరాజు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేసి చూపిస్తున్నాం

### మంత్రి పొన్నం ప్రభాకర్



డబుల్ బెడ్రూం ఇళ్ల పత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి పొన్నం

**సికింద్రాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ సీతాఫల్‌మండి నియోజకవర్గం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్‌కు చెందిన 28 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన రెండు పడక గదుల ఇళ్ల పత్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌లోని మంత్రుల క్వాటర్స్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వాడి కన్నీరు తుడ వడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనిని తాము చేసి చూపి స్తున్నామని పేర్కొన్నారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, పూర్తిగా అధికార యంత్రాంగమే క్షేత్ర స్థాయి పరిశీలన చేసి అర్హులను గుర్తించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అడం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవితకు దిక్సూచి ఉపాధ్యాయులే

**దుండిగల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** మనకు జీవం ఇచ్చే దైవాలు తల్లిదండ్రులైతే జ్ఞానాన్ని పంచే నిజమైన దైవం ఉపాధ్యాయులు అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. గొప్ప విజయాలు సాధించడానికి పట్టుదల ఎంత అవసరమో.. లక్ష్యాన్ని చేరుకునే మార్గం నుంచి పక్కదారి పట్టకుండా చూసే గురువు కూడా అంతే అవసరమని అన్నారు. అనంతరం విద్యాబోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మండల విద్యాధికారులు, జెమిని కుమారి, క్రిష్ణ, రామకృష్ణ, పీఆర్టీయూ, టీఎస్టీయూ, ఎస్టీయూ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

## బిసి ఉద్యోగుల సంఘానికి గుర్తింపునివ్వాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘంకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఎర్రమంజిల్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమా, అసోసియేట్ ప్రెసిడెంట్ వారాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం కొన్ని ఉద్యోగ సంఘాలకే గుర్తింపునిచ్చిందని బిసి ఉద్యోగుల సంఘానికి కూడా ఇవ్వాలన్నారు. అలాగే బిసిలకు విద్య ఉద్యోగ రంగాలల్లో, ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమా మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రాధాన్యత లేని పోస్టులు ఇచ్చి అగ్రవర్ణ వారికి ప్రాధాన్యత పోస్టులు ఇవ్వడం బాధాకరన్నారు. బిసి,ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులందరికీ ప్రాధాన్యత పోస్టులలో నియమించాలని కోరారు. వారాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమాచారం అన్ని విభాగాలు, శాఖలు శాఖధిపతుల వివరాలను వెంబడే బీసీ కమిషన్‌కు ఇవ్వాలన్నారు. అలాగే రిటైర్మెంట్ అయిన వారికి బెనిఫిట్స్ ఆపకుండా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అనురాధ,నాయకులు మహేంద్ర సాగర్,యాదయ్య, సోఫీ పాషా, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర్‌గౌడ్, రమా, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్



మోండా మార్కెట్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**కంటోన్మెంట్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మోండా డివిన్‌లో రూ.1.34 కోట్ల వ్యయంతో మూడు చోట్ల ఏర్పాటు చేయనున్న నిర్మాణ పనులను మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ మోండా డివిజన్‌లోని బండి మెట్టు ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తమ హయాంలోనే పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాకూ నాయక్, మాజీ కార్పోరేటర్ ఆకులరూప, డిఈ మహేశ్, డిజిఎం అశీస్, ఏఈ చంద్రశేఖర్,వెంకటేశ్, బిఆర్ఎస్ నాయకులు నాగులు, ఆకుల హరిక్రిష్ణ,తలసాని స్కైలాబ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డు అభివృద్ధికి కృషి జంపన

**కంటోన్మెంట్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 1వ వార్డు అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జపనప్రతాప్ తెలి పారు. శుక్రవారం ఆయన బాపూజీ నగర్, న్యూ సిటీ కాలనీ, పవన్ విహార్ కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ విజ్ఞప్తి మేరకు సిఈఓ మధుకర్ నాయక్ ఓపెన్ నాలా అభివృద్ధికి రూ.11 లక్షలు నిధలు మంజూరు చేసినట్లు తెలిపారు.

# ప్రజలతో మమేకమైతే భవిష్యత్తు కమ్యూనిస్టులదే

### సిపిఎం క్యాడర్‌కు తమ్మినేని పిలుపు

**నిజాంపేట్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ప్రగతినగర్ లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్లో శుక్రవారం కాంమ్రేడ్ సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరై, ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీల బలం తగ్గడానికి కారణం పెట్టుబడిదారీ వ్యవస్థ హెచుతగ్గులపై ఆధారపడి ఉందన్నారు. కమ్యూనిస్టులు కొంత తగ్గినట్టు కనబడిన మళ్లీ పుంజుకుంటారని, ఇది అనేక దేశాల్లో రుజువయిందన్నారు. కమ్యూనిస్టు పార్టీలు పెరగాలంటే ప్రజలతో మమేకమై కృషిచేస్తే భవిష్యత్తు కాలం కమ్యూనిస్టులదేనన్నారు. ఇదే మనం సీతారాం ఏచూరి ఆశయాలని ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఆయనకిచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి కార్యదర్శి పి.సత్యం, ప్రగతినగర్ మాజీ సర్పంచ్ దయాకర్రెడ్డి, శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, ఏ. అశోక్, ఎం.వినోద్, రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటరామయ్య, రాథోడ్ సంతోష్, వరప్రసాద్, నరేష్, లింగస్వామి, లక్ష్మణ్, సబిత, శంకర్ ముఖ్య నాయకులు, ప్రజలు, విద్యార్థులు, మేథావులు తదితరులు పాల్గొన్నారు.




ఏచూరి వర్ధంతి సభలో మాట్లాడుతున్న తమ్మినేని

## సందడిగా హిందీ భాషా దినోత్సవం

**నిజాంపేట్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** టీవీఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ ఎస్ ఆర్ నాయక్ నగర్‌లలో శుక్రవారం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ వంశీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మీరాబాయి, తులసీదాస్ వేషధారణ, ఏకపాత్రాభినయం, నృత్య నాటికలు, హిందీ చారిత్రక గీతాలు దేశ చరిత్రను తిరగరాసిన సన్నివేశాలను కళ్లకు కట్టినట్టు విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం వారికి డ్రాయింగ్, పెయింటింగ్ కాంపిటీషన్స్ పెట్టి బహుమతులు అందజేశారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, ప్రిన్సిపల్ ఎం, జయరాజ్ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

## మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడదాం

**పేట్ బషీరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** మతోన్మాదానికి, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడం ద్వారా సిపిఎం యోధుడు సీతారాం ఏచూరి ఆశయాలు సాధిస్తామని ఆ పార్టీ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఆ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డి.కరుణాకర్ దుర్గా నాయక్, వీరేష్, సురేష్ కార్తీక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై చైతన్యం కల్పించాలి

**చార్మినార్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** బాల్య వివాహాలపై ప్రజలలో చైతన్యం కల్పించ వలసిన అవసరం ఎంతైనా ఉందని మక్కామసీదు కతీబ్ హఫీజ్ మహ్మద్ రిజ్వాన్ ఖురేషీ అన్నారు. పాతబస్తీ ఆశ్రిత సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, ప్రజలకు బాల్య వివాహాలపై అవగాన కల్పించాలని తెలిపారు. ఆశ్రిత హోం సంస్థ కార్యక్రమాల మేనేజర్ వి.వర్వతాలు మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల ప్రజలలో చైతన్యం కలిగించటానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఘోరీ, ఆశ్రిత సంస్థ ప్రతినిధులు మమత, యశోద, ప్రజల్వ, మహేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న మక్కామసీదు కతీబ్ హాఫీజ్ మహ్మద్ రిజ్వాన్ ఖురేషీ

## 16 నుంచి జెబిఎస్ కార్గో పార్సిల్ వస్తువుల వేలం

**కంటోన్మెంట్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్ కార్గో,పార్సిల్‌లో వినియోగదారులకు వారి వారి పేర్ల మీద వచ్చిన పార్సిళ్లను తీసుకు పోవాలని ఆర్టీసి గ్రేటర్ హైదరాబాద్ జోన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (లాజిస్టిక్స్) ఇషాక్‌బీన్ మహ్మద్ తెలిపారు. ఆర్టీసి కార్గో పార్సిల్ ద్వారా వస్తువులను సకాలంలో తీసుకోక పోవడంతో ఆ వస్తువులపై ఈ నెల 16,17,18 తేదీల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు జెబిఎస్‌లోని 14వ ప్లాట్ ఫారం పక్కన ఉన్న కార్గో కౌంటర్ వద్ద వేలం వేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారు వేలంలో పాటలో పాల్గొని వస్తువులను సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ వేలంలో ఆటో మొబైల్స్, ఎలక్ట్రికల్, బట్టలు, ఎలక్ట్రానిక్స్, హౌజ్ హోల్డ్ మెటీరియల్స్‌వంటి వస్తువులపై వేలం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆర్టీసీ 'యాత్రదానం' ను సద్వినియోగం చేసుకోవాలి

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆర్టీసి నూతనంగా ప్రవేశపెట్టిన యాత్ర దానం కార్యక్రమాన్ని అనాధులు, వృద్ధులు, దివ్యాంగులు ప్రభుత్వ హాస్టళ్లల్లో, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు, విజ్ఞాన విహార యాత్రను సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్ రావ్ తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ జెబిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విరాళాల సేకరణ ద్వారా వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలకు వెళ్లేందుకు ఆర్టీసికి డబ్బులు విరాళంగా అందిస్తే బస్ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. కిలో మీటర్ల ప్రాతిపదికను ఏసీ, సూపర్ లగ్జరీ, డిలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణం చేపిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తిగల వారు 9959226143, 7382924742 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## నిధుల మంజూరుపై హర్షం

**గోషామహల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** రేండుళ్లుగా పెండింగ్‌లో ఉన్న చుడిబజార్ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనుల పునరుద్ధరణకు జిహెచ్ఎంసి అధికారుల అమోదం లభించడంతో పాటు 64లక్షల నిధులను కేటాయించడం పట్ల గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. స్థానికుల అభ్యర్ధన మేరకు కృషి చేసి రూ.64 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో పంక్షన్ హాల్ ప్రజలకు అందుబాటులో వస్తుందన్నారు. అధికారులను శాలువ కప్పి సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధిక, డిఈ సుధాకర్, ఏ.ఇ మహేందర్, సాయిరాం, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంబీటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి జల్సా

**: ఎంబీటీ అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీటీ అధికార ప్రతినిధి అంజాదుల్లాఖాన్ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఎంబిటి ఆధ్వర్యంలో చంచల్ గూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం రాత్రి 34వ మిలద్ ఉన్ నబి జల్సా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంబిటీ అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం చంచలగూడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1993లో ఘజి ఎ మిల్లత్ మహమ్మద్ అమన్ ఉల్లా ఖాన్ శాంతి, సోదర భావంతో మెలగాలని కోరుతూ మీలాద్ ఉన్ నబి జల్సా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. గత 33 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ స్కాలర్లు, మత పెద్దలు విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంబిటి అధ్యక్షుడు మాజీద్ ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వివరించారు. కావున బహిరంగ సభకు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముస్తఫా ముహమ్మద్, నాయకులు సుల్తాన్ మీర్జా, రెహమాన్ ఖాన్, జబీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రుల మండపం కర్ర పూజ



**మల్కాజిగిరి సెప్టెంబర్12,ప్రభాతవార్త**
శరణ్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నిరుగొండ జగదీశ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే దసరా నవరాత్రుల మండపం (కర్ర)పూజ గాంధీ పార్క్ లో చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్,కేశవ,సురేష్,గోపాల్,చేరన్,అనిల్ గౌడ్,బంటి,విజయ్ గౌడ్,శ్రీధర్ గౌడ్,కిరణ్,రజని గౌడ్, శ్రీకాంత్, నవీన్,రాము,నాగరాజు,సురేష్ గౌడ్,సురేష్, బాలకృష్ణ, సాయి, నందు గౌడ్ ,అభిషేక్ గౌడ్ మిత్ర బృందం పాల్గొన్నారు.

### మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదం

**మాజీ ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి**




**కుషాయిగూడ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** శారీర దారుఢ్యంతో పాటు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని మాజీ ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని69వ ఎస్.జి.ఎఫ్ జోనల్ టోర్నమెంట్ లో కబడ్డీ,వాలీబాల్ పోటీల్లో గెలిచిన విజయ హైస్కూల్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు డివైన్ గ్రేస్ హైస్కూల్ మైదానంలో నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర కబడ్డీ జట్టు ప్రత్యర్థి జట్టును ఖంగు తినిపించి విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ట్రోఫీని అందించిన ముఖ్య అతిధి ఉద్దమర్రి హెడ్మాస్టర్ ప్రభాకర్ ,రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీని అందుకున్నారు. అండర్ 14 వాలీబాల్ పోటీల్లో బాలికల జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను విజయ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను మరియు వ్యాయామోపాధ్యాయులను అభినందించారు. గెలిచిన విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ శ్రీమతి కొప్పునూరి వీణ, ప్రధానోపాధ్యాయిని ఎం .వి.పద్మావతి ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్గా విక్రమాచారి



**తుర్కయంజాల్ సెప్టెంబర్12,ప్రభాతవార్త**
విశ్వకర్మల సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా అవిశ్రాంతంగా కృషి చేస్తున్న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తమ కార్యవర్గాన్ని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే, బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనున్న విశ్వకర్మలకు ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో, అడ్వకేట్ కాకునూరు విక్రమాచారిని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ గా నియమించినట్లు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఫౌండర్, చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి ప్రకటించారు.విశ్వకర్మలు రాజ్యాధికారం సాధించేందుకు గ్రామ స్థాయి నుండి సంఘటితం కావాల్సిన సమయం ఆసన్నమైందని పుష్పగిరి పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి క్షేత్ర స్థాయిలో పట్టు సాధించాల్సిన అవసరం ఉందని, ఈ అనివార్యతను గుర్తించి విశ్వకర్మ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో భాగంగానే నియోజకవర్గాల వారీగా కన్వీనర్ల నియామక ప్రక్రియను చేపడుతున్నామని ఆయన వివరించారు. అనంతరం, నియామక పత్రం అందుకున్న విక్రమాచారి మాట్లాడుతూ, విశ్వకర్మల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధి మరియు హక్కులపై చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు సమాజాన్ని మేల్కొల్పేందుకు నిరంతరం పోరాటాలు చేస్తున్న విశ్వనాథుల పుష్పగిరి మార్గంలో నడిచేందుకు దక్కిన అరుదైన అవకాశంగా ఈ నియామకాన్ని భావిస్తున్నామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 నుండి ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తలపెట్టిన 1500 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతం చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ జాతీయ కమిటీ సభ్యులు సొల్లేటి ప్రభాకరాచారి, పొలిటికల్ అనలిస్ట్ బి.జె.డి స్థపతి, చామకూర రాజు, విశ్వప్రకాశ్ ఆచారి, బాణాల ద్రోణాచారి, తంగెళ్లపల్లి కనకాచారి, మరియు పలువురు విశ్వకర్మ ప్రముఖులు పాల్గొన్నారు

## ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**
గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ముంపునకు గురైన బంజారా కాలనీని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా కాలనీ పక్కనున్న స్మశాన వాటికలో వరద నీరు చేరి అక్కడి నుండి బంజారాకాలనీలోని రోడ్లను ముంచెత్తిందన్నారు. వర్షాకాలంలో తరచూ తలెత్తుతు న్న సమస్యను పరిష్కరించేందుకు గతంలో ఒక ఓపెన్ డ్రైన్ కట్టడం జరిగిందన్నారు. దాని నిర్మాణంతో దాదాపు15 కాలనీల వరదనీటి సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. మునుగనూర్ రోడ్డులో డ్రైన్ నిర్మాణం పూర్తికాక పోవడం కూడా ప్రస్తుత సమస్యకు కారణమయిందన్నారు. సమస్య తాత్కాలిక ఉపశమనం కోసం గోడను కొంతమేర తొలగించాల్సి ఉందన్నారు. ఎక్కడ గోడ తొలగించాలో కాలనీవాసులు నిర్ణయం తీసుకున్న తర్వాత అట్టి గోడ కులగొట్టి అట్టి వరదనీరు డ్రైన్స్ లోకి పంపడం జరుగుతుందన్నారు. త్వరలోనే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే పద్మావతి కాలనీ, హయత్ నగర్ బస్ డిపో, కోర్టు విజయవాడ జాతీయ రహదారిపై వరదనీటి సమస్య ఉండదన్నారు. కాలనీలో వరదనీరు వెళ్లే ప్రాంతంలోని డ్రైన్స్ ను వీడియో కాల్ చేసి సమస్యను అధికారులకు వివరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారాస అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, నాయకులు భాస్కర్ సాగర్, అధికారులు హేము నాయక్, సురేష్, నాయకులు రాకేశ్, లక్ష్మణ్, ఇంద్రకరణ్ రెడ్డి, మధు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపుపై దస్తావేజు లేఖరుల నిరసన



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న సమీకృత నూతన భవనాల నిర్మాణంలో భాగంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలను బోడుప్పల్‌కు తరలించే నిర్ణయంపై మల్కాజ్గిరి దస్తావేజు లేఖరులు, న్యాయవాదులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. మల్కాజ్గిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న వక్తలు, ప్రస్తుతం సొంత భవనంలో కొనసాగుతున్న మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోడుప్పల్‌కు మార్చడం అన్యాయమని పేర్కొన్నారు. డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, “రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆధారంగా చేసుకొని 40 మంది దస్తావేజు లేఖరులు, న్యాయవాదులు, వారి కుటుంబాలతో కలిపి సుమారు 200 మంది జీవనోపాధి నడుపుతున్నారు. కార్యాలయాన్ని తరలిస్తే వీధిన పడతారు“ అని ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజ్గిరి మండల పరిధిలోని వాజ్పేయి నగర్ ప్రభుత్వ భూమిలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయం కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.తదనంతరం రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించి తమ గోడును పై అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు, ఉపాధ్యక్షులు వంశీ సుందర్, మహిళా అధ్యక్షురాలు కుమారి, ఉపాధ్యక్షురాలు సుందరి, ట్రెజరర్ ఈశ్వర్, కోశాధికారి నజీర్, న్యాయవాదులు రంజిత్, రామ్ రెడ్డి, రమణ మూర్తి, ఫారూక్, శ్రీధర్ నాయుడు, కృష్ణ పాండియన్, రూప, సుధీర్, సాయి నరేష్, రాజశేఖర్, కృష్ణ చలాన్, నవీన్, జనార్దన్, దుర్గాభవాని, రాజు, వైశ్య, శ్రీను, సాయి శ్రీనివాస్, శ్రీకర్, సంతోష్, జైన్, సుమన్, నన్ను, ఉపేందర్ రెడ్డి, అలాగే వాజ్పేయి నగర్ బస్తీ నివాసితులు మనోజ్ చారి, రందీర్ యాదవ్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బ్యాంక్‌కాలనీలో నాసిరకంగా డ్రైనేజీ పనులు..!

**-నత్తనడకన పనులు ..కాలనీవాసుల అవస్థలు**


ఉప్పల్ బ్యాంక్‌కాలనీలో డ్రైనేజీ లైన్ల కోసం గుంతలు తవ్వి వదిలివేసిన దృశ్యం.


బ్యాంక్ కాలనీ డ్రైనేజీ లైన్ల నిర్మాణం కోసం డస్ట్ ఉపయోగించి నిర్మాణం చేస్తున్న దృశ్యం.

**ఉప్పల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అధికారులు చేపడుతున్న పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. సర్కిల్ పరిధిలోని ఉప్పల్, చిలుకానగర్, రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల పరిధిలో పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, పైప్‌లైన్ పనులు చేపడుతున్నారు. అయితే టెండర్లు పిలిచి పనులు ప్రారంభం అయిన తర్వాత కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇదే క్రమంలో చిలుకానగర్ డివిజన్ బ్యాంక్ కాలనీలో గత రెండేళ్ల క్రితం రూ.సుమారు కోటి వ్యయంతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు చేపట్టారు. అయితే పనులు ఏళ్ల తరబడి చేస్తుండడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బడ్జెట్ సరిపోలేదనే కారణంతో ఇటీవల మరో రూ.70 లక్షల వ్యయంతో తిరిగి అదే ప్రాంతంలో పనులు చేపట్టారు. డ్రైనేజీ గుంతల కోసం తీసిన మట్టి రోడ్డుపై నెలల తరబడి ఉంచడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కాగా డ్రైనేజీ పనులు చేసే సమయంలో కాంట్రాక్టర్లు ఇసుక వాడకుండా డస్ట్‌తోనే పనులు సాగిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సిమెంట్, ఇసుక వాడకుండా కేవలం డస్ట్‌తోనే పనులు చేస్తున్నారని, పనులు నాసిరకంగా సాగుతున్నాయని, దీనిపై అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని కాలనీ సంఘం నేతలు రమేష్, సందీప్ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా పనులు చేస్తున్నారని, కాలనీలో అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు వీలు లేకుండా తయారైందని వారు పేర్కొన్నారు. అధికారులు, పాలకుల నుంచి ఎటువంటి స్పందన లేదని, దీనిపై త్వరలోనే తాము ఆందోళనలకు సిద్ధం అవుతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే పనులు చేపట్టాలని వారు కోరారు.

**నత్తనడకన సాగుతున్న పనులు :**
ఉప్పల్ బ్యాంక్ కాలనీలో డ్రైనేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా వాటిని పూర్తి చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బ్యాంక్ కాలనీ ప్రధాన రహదారి నుంచి చిలుకానగర్, మల్లాపూర్, కల్యాణపురి తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు నిత్యం అనేక వాహనాలు వెళుతుంటాయి. ఈ దారి నుంచి వివిధ కాలనీలకు రోడ్డు ఉండడంతో సగం వరకు పోసిన మట్టితో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. డ్రైనేజీ కోసం గుంతల తవ్వి తీసిన మట్టిలో చెట్లు పెరిగి దుర్గంధంగా మారిందని, అయినా అధికారులు స్పందించడం లేదని వారు పేర్కొంటున్నారు. కాగా దీనిపై ఇంజనీరింగ్ డిఇ వినల్‌గౌడ్‌ను వివరణ కోరగా పనులు కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమేనని, కాంట్రాక్టర్‌కు పలుమార్లు హెచ్చరించామని, త్వరలోనే మట్టి తొలగించి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## నాదర్‌గుల్‌లో కౌశిక్‌రెడ్డి పర్యటన..మాతృదేవోభ ఆశ్రమ పరిశీలన


నాదర్‌గుల్‌లో మాతృదేవోభవ అనాథాశ్రమ నిర్మాణం జరుగుతున్న స్థలాన్ని సందర్శించిన యువ నేత పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
రహదారులపై దిక్కుతోచని దారుణ స్థితిలో తిరిగే మానసిక దివ్యాంగులైన అనాథలు, అభాగ్యులను అక్కున చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ ఆశ్రమాన్ని శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి రెండవ తనయుడైన రంగారెడ్డి జిల్లా యువనేత పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డి సందర్శించారు. దాదాపు 150 మంది అభాగ్యులు ఉన్న ఆశ్రమానికి స్వంత భవన నిర్మాణం జరుగుతున్న ప్రస్తుత సమయంలో అవసరమయ్యే ఆర్థిక సాయం కోసం ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి సోషల్ మీడియా వేదికగా దాతలను అర్థిస్తున్నాడు. ఈ నేపథ్యంలో స్పందించిన సబితారెడ్డి కుమారుడు కౌశిక్‌రెడ్డి తన తల్లి సూచనల మేరకు పలువురు నాయకులతో కలిసి ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమాన్ని అక్కడి స్థితిగతులను ఆయన పరిశీలించారు. ఈ మేరకు గట్టు గిరి ఆయనకు ఆశ్రమం అందిస్తున్న సేవలు, ఆశ్రమ స్వంత భవన నిర్మాణం గురించి వివరించారు. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్‌రెడ్డి సబితమ్మ తరపున ఆశ్రమానికి సహకారం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు కోటగిరి జంగయ్య, అంకంగారి కుమార్‌గౌడ్, టేకుల భాస్కర్‌రెడ్డి, సిద్దాల బీరప్ప, దిండు భూపేష్‌గౌడ్, జె.శ్రీనివాస్ నాయక్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బొర్ర మాధవరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**రెండు మూడు రోజుల్లో సందర్శించనున్న సబితమ్మ**
కాగా నాదర్‌గుల్ మాతృదేవోభవ అనాథాశ్రమాన్ని రెండు మూడు రోజుల్లో మాజీ మంత్రి, స్థానిక మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి సందర్శించనున్నారు. అభాగ్యులను ఆదరిస్తున్న ఆశ్రమ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంతో ఆమె సైతం సందర్శించి ఇక్కడి పరిస్థితిని పరిశీలించనున్నారు.

## కడ్తాల్ బిజెపి నేతకు బండి సంజయ్, ఆచారిల పరామర్శ


మోహన్‌రెడ్డిని పరామర్శిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, జాతీయ బిసి కమిషన్ మాజీ మెంబర్ తల్లోజు ఆచారి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ఇబ్బందుల్లో ఉండే భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండి భరోసా కల్పిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జాతీయ బిసి కమీషన్ మాజీ మెంబర్ తల్లోజు ఆచారిలు స్పష్టం చేశారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ రామిడి మల్లారెడ్డినగర్ కాలనీలోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కల్వకుర్తి నియోజకర్గం కడ్తాల్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మోహన్‌రెడ్డిని వారు పరామర్శించారు. మోహన్‌రెడ్డి నివాసానికి వచ్చిన వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే వారు ఏ స్థాయిలో ఉన్నా వారు సమస్యల్లో ఉంటే పార్టీ స్పందిస్తుందని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల రామిడి వీరకర్ణారెడ్డి, పసునూరి బిక్షపతిచారి పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్న మంద సంజీవరెడ్డి


మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన బోడుప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి .

**బోడుప్పల్ ,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త ;**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని వారి నివాసంలో మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డితో కలిసి కెసిఆర్ ఆశీస్సులు తీసుకున్న ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ మెంబర్ మంద సంజీవ రెడ్డి ఈ సందర్భంగా కేసీఆర్ ఎమ్మెల్యేకు, మంద సంజీవ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి



**తుర్కయంజాల్ సెప్టెంబర్ 12,ప్రభాతవార్త**
సీపీఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాగన్నగూడ లోని పార్టీ కార్యాలయం ముందు కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతినీ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ ఈ దేశంలో ప్రజాతంత్ర హక్కులకోసం లౌకిక విలువల కోసం జీవితాంతం పరితపించిన ప్రజాస్వామికవాది సీతారం ఏచూరి అని అన్నారు. విద్యార్థి దశలో పోరాటం నినాదాన్ని ఆచరించి ఈ దేశమే గర్వించదగిన నేతగా ఎదిగిన మహోన్నత మార్క్సిస్టు పార్టీ నాయకుడు సీతారాం ఏచూరి సిపిఎం పార్టీ శ్రేణులు ఏచూరి స్ఫూర్తి తీసుకొని ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని ఉన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేవై ప్రణయ్ బి శంకర్ సిపిఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ, జె ఆశీర్వాదం, ఐ భాస్కర్, కె శ్రీరామ్ మూర్తి, కె.శారద, కే వెంకటకృష్ణ బి మాల్యాద్రి, పి శ్రీను,ఐ. కృష్ణ, నర్సింహ, మాధవరెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు యం శ్రీకాంత్, అరుణ్ తరంగ్, వి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

### అమరుల త్యాగాలని స్మరించుకుందాం: సీపీఐ


పార్టీ జెండా ఆవిష్కరణలో నాయకులు.

**హయత్ నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరు లైన యోధుల త్యాగాలని స్మరించుకోవాలని సీపీఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా రావి నారాయణ రెడ్డి ఫెజ్ 1 లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు సీపీఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంతం నిజాం రాచరిక పాలనలో నలిగి పోయిందన్నారు. ఆ సమయంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాటం చేసి వేలాది గ్రామాలని నిజాం పాలన నుండి విముక్తిచేసి భూస్వాముల నుండి లక్షల ఎకరాల భూములు రైతులకి అప్పగించిన ఘనత రైతాంగ సాయుధ పోరాటానిదన్నారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలందరికి కూడు, గూడు, బట్ట, ఉపాధి లాంటి కనీస మౌలిక వసతులని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేతరాజు నరసింహ, మాసయ్య, కలమంద కాసిం, కురుమయ్య, అనుష, స్వామి, శ్రీను, చిన్నమ్మ, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

### రాంచందర్‌రావును సన్మానించిన అనిల్ కుమార్


బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్‌రావును సన్మానిస్తున్న అనిల్ కుమార్

**సైదాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రారావును శుక్రవారం బిజెవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిల్వేరు అనిల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాం చందర్‌రావును శాలువాతో సత్కరించారు. అదేవిధంగా బిజెవైఎం తెలంగాణా అధ్యక్షులుగా నియమితులైన కుండె గణేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### నిమిషాంబదేవి నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



**బోడుప్పల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ మాతా నిమిషాంబ దేవి ఆలయంలో శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానము, హంపి పీఠం ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుకొనుటకు కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తేదీ 22 నుండి తేది 02 అక్టోబర్ గురువారం విజయ దశమి వరకు ఉత్సవాలను నిర్వహిస్తామని,ప్రతిరోజు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలచే పూజించడం. నవరాత్రులలో ప్రదక్షిణలు చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు కె. అశోక్ కుమార్, సంగు శ్రీనివాస్, రాష్ట్ర నకాష్ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిచెర్ల శ్రీనివాస్ రావు,ట్రస్ట్ ధర్మకర్తలు ఎస్. గౌరి శంకర్, హిమచందర్, డి. నర్సింగ్ రావు,శ్రీనివాస్ రావు, సాయి బాబా ,సతీష్, రామగిరి శ్రీకాంత్, ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ అర్చకుడు ఉమాకాంత్ శర్మ పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**-కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి**


జడ్‌సిని శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** చార్మినార్‌నజోనల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రెడ్డిని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు.సైదాబాద్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని జడ్‌సిని కార్పొరేటర్ కోరారు.

### అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహించాలి


కాలనీలో పర్యటిస్తున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
కాలనీ అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ రాఘవేంద్రకాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.85లక్షల వ్యయంతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కాలనీలోని స్ట్రామ్‌వాటర్, పార్క్ ప్రహరీగోడ, సీసీ రోడ్డు తదితర పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా చూడాలన్నారు. భారీవర్షం పడినా కూడా చుక్కనీరు నిలవకుండా చూడాలని, నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ షరీఫ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కాలనీ అధ్యక్షులు యాదయ్య, కాలనీ సభ్యులు బిజెపి నాయకులు నాయకోటి ప్రదీప్‌కుమార్, సాయిపాటిల్, శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి


ఎమ్మెల్యే కార్పొరేటర్లను సన్మానిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
కాలనీలోని సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ ఓనర్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం కాలనీ సమస్యలపై సమావేశం నిర్వహించారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు, లైటింగ్, పెండింగ్ పనులు వంటి అంశాలపై చర్చ నిర్వహించగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయినగర్ కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్‌చారి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరావు, అడ్వైజర్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ పనులపై అధికారులతో సమీక్ష : బన్నాల గీత


జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చిలుకానగర్ వార్డు కార్యాలయంలో జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ డివిజన్‌లో మంజూరైన పనులు వెంటనే పూర్తి చేయాలని, చిలుకానగర్, బీరప్పగడ్డ, కల్యాణపురి తదితర ప్రాంతాల్లో మంచినీటి పైప్‌లైన్ల నిర్మాణం కోసం ప్రతిపాధనలు సిద్ధం చేయాలని కోరారు. మంజూరైన పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, మేనేజర్లు లావణ్య, సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### హెలెన్ కెల్లర్ డిగ్రీ కాలేజీ ఫర్ ది డెఫ్ లో ఫ్రెషర్స్ డే వేడుకలు



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త**
హెలెన్ కెల్లర్ డిగ్రీ కాలేజీ ఫర్ ది డెఫ్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం జి.కె. కటికనేని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహం, సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రాంగణం కేరింతలతో మార్మోగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యుడు జనాబ్ సయ్యద్ అజీజ్ పాషా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రత్యేక అతిథిగా శ్రీ ప్రసన్న కాంత్ (హెడ్ ఫైనాన్స్ సిఎస్ఆర్, గ్లోబల్ డేటా రీసెర్చ్ సెంటర్) పాల్గొన్నారు.గౌరవ అతిథులుగా శ్రీధర్ కులకర్ణి (డైరెక్టర్ ఆఫ్ కల్చరల్ అండ్ కమ్యూనిటీ అఫైర్స్, బిబిబి బిజినెస్ గ్రూప్), డా. మోతుకూరి రామచందర్ (స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్), లయన్ ప్రొఫెసర్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ (ఫౌండర్ చైర్మన్, హెలెన్ కెల్లర్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ యూవార్డ్ చైర్మన్) పాల్గొని బధిర విద్యార్థుల కోసం సంస్థ చేపడుతున్న విద్యా సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ లయన్ జజుల అంజయ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బధిర విద్యార్థులకు ప్రీ స్కూల్ నుండి బి.కామ్ వరకు హయ్యర్ ఎడ్యుకేషన్ అందించే దిశగా సంస్థ చేస్తున్న కృషిని వివరించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోగా, అతిథుల సందేశాలు విద్యార్థుల్లో నూతన నోత్సాహం నింపాయి. ప్రముఖుల హాజరుతో, విద్యార్థుల ఉత్సాహంతో హెలెన్ కెల్లర్ ఫ్రెషర్స్ డే వేడుక మరింత ప్రత్యేకంగా నిలిచింది.